

చెస్ట్ ఆస్పత్రిలో నివాళులర్పిస్తున్న డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి, ప్రొఫెసర్ శ్రవణ్ కుమార్ తదితరులు



మధురానగర్ చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సీపీఎం, గద్దర్ అభిమాన సంఘం నాయకులు



జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ జి.మురళిగౌడ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు



మోతి నగర్‌లో నివాళులర్పిస్తున్న తెలంగాణ ఉద్యమకారులు

తెలంగాణ స్ఫూర్తి జయశంకర్



టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఎండీ ముషారఫ్ ఫరూఖీ, డైరెక్టర్లు శివాజీ, కృష్ణారెడ్డి, అధికారులు

హైదరాబాద్ సిటీ/ఎర్రగడ్డ/వెంగళరావునగర్/నిమ్స్/పంజాగుట్ట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతిని పలుచోట్ల నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. రాష్ట్ర ఏర్పాటు సాధనలో ఆయన కృషిని గుర్తు చేసుకున్నారు.

● వెంగళరావు నగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెస్ట్ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ ప్రొఫెసర్ శ్రవణ్‌కుమార్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి నివాళులర్పించారు. వైద్యులు ప్రమోద్ కుమార్, సీమ, తబస్సుం, ప్రభాకర్, వెంగళరావు నగర్ కాలనీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, వెంగళరావు నగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ ప్రెసిడెంట్ ఎం.రంగారావు, సారంగారావు, గురునాథరావు పాల్గొన్నారు.

● మోతి నగర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జయశంకర్ చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారులు నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇంద్ర కుమార్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కన్వీనర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జయశంకర్ వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో ఫోరం కూకట్‌పల్లి నియోజకవర్గ కన్వీనర్ సీహెచ్ నర్సింగరావు, ఎస్.సెబాస్టియన్, మహ్మద్ గౌస్, రొంపి ప్రభాకర్, మహ్మద్ ఖాదర్, సురేందర్, పద్మ, వినోద్ కుమార్, వెంకటేష్, రమేష్ నాయక్, విష్ణువర్ధన్‌రెడ్డి, సతీష్‌గౌడ్, శ్రీలత, నర్సింగ్‌రావు, కమలాకర్ యాదవ్, తిరుపతి, రాజు పాల్గొన్నారు.

● గద్దర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మధురానగర్ చౌరస్తాలో జయశంకర్ జయంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటాలకు సీపీఎం, అభిమాన సంఘం నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకుడు దండు సత్యనారాయణ, సీపీఎం జూబ్లీహిల్స్ జోన్ కార్యదర్శి అశోక్, సురేష్, రమణ, పాపారావు, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

● పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్, పీఆర్వో సత్యగౌడ్, కేజియా, శ్రీనివాస్‌రావు, భరత్ భూషణ్, ప్రొఫెసర్ గంగాధర్, రాధిక, శైలజ, దయాకర్, జ్యోతి, జలజ నివాళులర్పించారు.

● తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రహ్మత్ నగర్ చౌరస్తాలో జయశంకర్ చిత్రపటానికి మాజీ కార్పొరేటర్ జి.మురళిగౌడ్ నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. నాటి తెలంగాణ ఉద్యమంలో ప్రధాన ఘట్టాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మహ్మద్ గౌస్, వినోద్ కుమార్, ఖాదర్, ముత్యాల యాదగిరి, అమర్, శ్యామ్, సత్యనారాయణ, యాదన్న, చంద్రమౌళి పాల్గొన్నారు.



ఖైరతాబాద్‌లోని వాటర్‌బోర్డు ప్రధాన కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎండీ అశోక్‌రెడ్డి, డైరెక్టర్లు ప్రవీణ్ కుమార్, శ్రీధర్, పద్మావతి, మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సీజీఎంలు, జీఎంలు అధికారులు, ఉద్యోగులు

వర్షాకాలంలో జర పైలం

● ట్రాఫిక్ పోలీసులకు సీపీ సూచన

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు.. డ్యూటీతో పాటు.. తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సూచించారు. వర్ష సూచన సమాచారం అందిన వెంటనే తలను పూర్తిగా కప్పేవిధంగా రెయిన్ కోట్‌తోపాటు షూస్ (పొడవైనవి) ధరించాలి. ఆ తర్వాత ఒక సెల్ఫీ ఫొటో దిగి అధికారులకు పంపాలని ఆదేశించారు. దాంతో ప్రతీ ఒక్కరు వర్షం బారి నుంచి తగినంత రక్షణ పొందుతారని సీపీ పేర్కొన్నారు. విధినిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయొద్దని సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారి మౌఖిక ఆదేశాలు ఇవ్వడంతో సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్ సింగ్ తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు 11కేవీ అమీర్‌పేట్ స్వర్ణజయంతి కాంప్లెక్స్ ఫీడర్ పరిధిలోని హుడా కాంప్లెక్స్, స్వర్ణజయంతి కాంప్లెక్స్ ప్రాంతాల్లోనూ, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11 కేవీ బోరబండ జయశంకర్ నగర్ ఫీడర్ పరిధిలోని పద్మావతి నగర్, ఎస్.ఆర్.ఆర్ పురం సైట్ త్రీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ పేర్కొన్నారు.

బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలో..

బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాం తాల్లో గురువారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ జి.గోపీ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 11 కేవీ బంజార ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లోనూ, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11కేవీ రామానాయుడు స్టూడియో ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లోనూ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ పేర్కొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మకు ప్రత్యేక అలంకారం



పట్టు చీరలో బల్కంపేట ఎల్లమ్మ

అమీర్‌పేట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం ఆరంభం నుంచి బల్కంపేట ఎల్లమ్మను రోజుకో విధంగా అలంకరిస్తూ భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. బుధవారం అమ్మవారి మూల విరాట్‌ను పట్టు చీరతో దగదగ మెరిసిపోయేలా అలంకరించారు. గర్భగుడిలో రకరకాల పూలతో దండలను తయారు చేసి అమ్మవారి చుట్టూ అందంగా పేర్చారు.



అవగాహన సదస్సులో వెండి డిసౌజ, విద్యార్థులు

ఐర్లాండ్‌లో పార్ట్ టైం ఉద్యోగాలు

బంజారాహిల్స్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ఐర్లాండ్‌లో విద్య కోసం వెళ్తున్న విద్యార్థులు లీగల్‌గానే పార్ట్ టైం ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఉంటుందని ఆ దేశ ఎడ్యుకేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వెండి డిసౌజ అన్నారు. ఐ 20 ఫీవర్ ఎడ్యుకేషన్ సంస్థ ద్వారా ఐర్లాండ్‌లోని వివిధ యూనివర్సిటీలలో విద్యనభ్యసించేందుకు వెళ్తున్న విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వివిధ కోర్సుల్లో విద్యను పూర్తి చేసిన తర్వాత ఉద్యోగం వెతుక్కునేందుకు రెండు సంవత్సరాల వరకు అక్కడే ఉండేందుకు అక్కడి చట్టం అనుమతిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డబ్లిన్ సిటీ యూనివర్సిటీ, మేనూత్ టీయూఎస్ ఎన్‌సీఐ గ్రిఫిట్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ గాల్వే ప్రతినిధులు హాజరయ్యారు. ఐ 20 ఫీవర్ సంస్థ ప్రతినిధులు నవీన్ యాతప్ప, శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం



తల్లిపాల విశిష్టతను వివరిస్తున్న శోభ

ఎర్రగడ్డ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): తల్లిపాలు బిడ్డకు అమృతం అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శోభ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఛత్రపతి శివాజీ నగర్‌లోని అంగన్‌వాడీ పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిపాల విశిష్టత కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తల్లి బిడ్డకు పాలు పట్టడం వల్ల రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల ముప్పు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శకుంతల, సిబ్బంది సంతోషి పాల్గొన్నారు.



నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ హరిచందన

రెడ్‌క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలి

● కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు రానున్న రోజుల్లో మరింతగా విస్తరించాలని కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. మాసబ్‌ట్యాంక్‌లోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీని బుధవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పదో తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. అనంతరం రెడ్‌క్రాస్‌లో వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్‌ను, బ్లడ్ బ్యాంక్ నిర్వహించేందుకు భవనంలోని మౌలిక వసతులు పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి, వయోవృద్ధుల శాఖ సహాయ సంచాలకులు రాజేందర్, రెడ్‌క్రాస్ హైదరాబాద్ బ్రాంచి చైర్మన్ మామిడి భీంరెడ్డి, బ్లడ్‌బ్యాంక్ కన్వీనర్ విజయ్‌భాస్కర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ యోజన పేరుతో మోసం

● రూ.1.95 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి కిసాన్ యోజన స్కీం పేరుతో ఏపీకే లింక్‌ను పంపిన సైబర్ నేరగాళ్లు, నగరవాసి ఫోన్‌ను హ్యాక్ చేసి ఖాతాలోని రూ.1.95 లక్షలు కాజేశారు. యూసుఫ్‌గూడ ప్రాంతానికి చెందిన వ్యక్తికి కొత్త నెంబర్ నుంచి పీఎం కిసాన్ పేరుతో ఏపీకే లింక్ వచ్చింది. లింక్‌ను తెరవగానే.. కిసాన్ వికాస్ పేరుతో యాప్ ఇన్‌స్టాల్ అయింది. ఏపీకే ఫైల్ మాటున మొబైల్‌లో మాల్‌వేర్ జొప్పించిన సైబర్ నేరగాళ్లు బాధితుడి ఫోన్‌ను హ్యాక్ చేశారు. యాప్ ఇన్‌స్టాల్ చేసిన తర్వాత ఫోన్ తరచూ ఆగిపోవడం, బ్యాటరీ త్వరగా అయిపోవడం, ఫోన్ త్వరగా వేడెక్కుతున్నట్లు బాధితుడు గుర్తించినా, ఫోన్ హ్యాక్ అయినట్లు గుర్తించలేకపోయాడు. ఫోన్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు అతడి ఖాతా నుంచి రూ.1.95 లక్షలు వేరే ఖాతాలకు బదిలీ చేసుకున్నారు. అంతేగాకుండా వాట్సా‌ప్‌ను హ్యాక్ చేసి, స్నేహితులకు, బంధువులకు వేర్వేరు ఖాతా నెంబర్లు పంపి డబ్బు కావాలని కోరారు. ఈ విషయం గ్రహించిన బాధితుడు వెంటనే సైబర్ క్రైం ఠాణాలో ఫిర్యాదు చేశాడు.

మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి అదృశ్యం



ఉమాశంకర్(ఫైల్)

అమీర్‌పేట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం సరిగా లేని ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీకే గూడ బాలాజీ అపార్ట్‌మెంట్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీకేగూడలో ఉంటున్న కొల్లూరి ఉమాశంకర్(42) ఈనెల 4న ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు ఈయన సోదరి వాసంతి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రీఫ్ కేసులో గంజాయి తరలింపు

● సికింద్రాబాద్ వెస్ట్ మెట్రోస్టేషన్ వద్ద స్మగ్లర్ పట్టివేత ● 14 కేజీల సరుకు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): బ్రీఫ్ కేసులో గంజాయి పార్సిళ్లు పెట్టి దుస్తులు కప్పి తీసుకొచ్చి విక్రయిస్తున్న స్మగ్లర్ కటకటాలపాలయ్యాడు. నిందితుడిని అరెస్టు చేసి 14 కేజీల గంజాయిని, బ్రీఫ్ కేసు, సెల్‌ఫోన్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా చిత్రపురికి చెందిన సునీల్ నాయక్ చదువు ఆపేసి ఒక హోటల్‌లో పని చేస్తున్నాడు. అడ్డదారిలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో స్మగ్లర్‌గా మారాడు. ఒడిశాలోని ఓ సరఫరాదారుడి ద్వారా హైదరాబాద్‌లో కొంత మంది కస్టమర్లతో నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాడు. వారికి అవసరమైనప్పుడల్లా గంజాయిని కొని రెండు కేజీల చొప్పున ప్యాక్ చేసి బ్రీఫ్ కేసులో అమర్చుతాడు. వాటిపై దుస్తులు పెట్టి సిటీలో ఉద్యోగానికి వెళ్తున్నట్లు బయలుదేరుతాడు. సికింద్రాబాద్‌కు చేరుకొని గుట్టుగా కస్టమర్లకు విక్రయించి డబ్బు తీసుకొని వెళ్లిపోతుంటాడు. బుధవారం కూడా కోణార్క్ రైలు నుంచి బ్రీఫ్ కేసుతో సికింద్రాబాద్‌లో దిగి వెస్ట్ మెట్రో స్టేషన్ వద్ద కస్టమర్ల కోసం ఎదురు చూస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సౌజన్య బృందం రంగంలోకి దిగి అతడిని పట్టుకుంది. 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుంది. దాని విలువ మార్కెట్లో రూ. 7లక్షలు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు.

● మరో కేసులో 400 గ్రాములు..

సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న మరో స్మగ్లర్ జుర్రు ప్రవీణ్‌ను సైతం బృందం పట్టుకున్నారు. అతడి వద్ద 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి సహకరించిన జాటోత్ అనిల్‌పై కూడా కేసు నమోదు చేశారు. వారిని, సరుకును సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించాలి



సత్యం టాకీస్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అమీర్‌పేట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేస్తూ సత్యం టాకీస్ చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సికింద్రాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వంద సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో తమ ప్రభుత్వం కులగణన చేపట్టిందని, ఇందులో బీసీల శాతం 56.5 శాతంగా తేలిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు చేపట్టిన ధర్నాకు కేంద్రం స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల నవీన్ రాజ్, కొమ్ము రవీందర్, శంకర్‌గౌడ్, ఆనంజీత్‌కౌర్, సత్యనారాయణ యాదవ్, భాస్కర్‌గుప్తా, దుర్గాప్రసాద్, అనిత పాల్గొన్నారు.

రాజ్యాధికారం దిశగా బీసీ యునైటెడ్ ఫ్రంట్ పార్టీ



రాష్ట్ర నూతన కమిటీ ప్రతినిధులతో రామకృష్ణయ్య

పంజాగుట్ట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): బీసీలకు రాజ్యాధికారం సాధించే దిశగా తమ పార్టీ పనిచేస్తోంది బీసీ యునైటెడ్ ఫ్రంట్ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పాలూరి రామకృష్ణయ్య అన్నారు. బుధవారం సోమాజిగూడలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఇందులో వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం పార్టీ రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఐతగోని రాఘవేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వాసు యాదవ్, అధికార ప్రతినిధిగా చీమల శ్రీనివాస్, కోశాధికారిగా విక్రమ్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులుగా ద్రోణాచారి, కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణయ్య మాట్లాడుతూ బీసీ కులాలను ఏకం చేసి ఐక్య కార్యాచరణతో ముందుకు పోతామన్నారు. సమావేశంలో బీసీ హిందు మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్ధేశ్వర్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తంరావు పటేల్, వివిధ సంఘాలు, పార్టీ నాయకులు నరహరి, సతీష్, తిరుపతి, షైనర్ బాబు, అశోక్, వేదాంత మౌర్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై దాడి

బంజారాహిల్స్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కానిస్టేబుల్‌ని అడ్డగించి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. కృష్ణానగర్‌కు చెందిన ఎం.ప్రసాద్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 5వ తేదీన తన తండ్రి కోసం మద్యం కొనుగోలు చేసేందుకు ఇందిరానగర్ ప్రియాంక వైన్స్ వద్దకు ద్విచక్ర వాహనంపై వచ్చాడు. అక్కడే ఉన్న ఇద్దరు అతడిని అడ్డగించి దుర్భాషలాడారు. తాను కానిస్టేబుల్ అని చెప్పినా వినకుండా దాడి చేయడంతో పాటు బెదిరించారు. 15 నిమిషాల పాటు తీవ్రంగా కొట్టి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ప్రసాద్ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని సీసీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.



మాట్లాడుతున్న ప్రొ. పుష్పాచక్రపాణి

యోగాతో మానసిక ఒత్తిడి దూరం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): యోగాతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని అంబేడ్కర్ విశ్వవిద్యాలయ అకాడమీ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పాచక్రపాణి అన్నారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ మహిళా అభివృద్ధి, విస్తరణ కేంద్రం ఆధ్వర్యంలో 'సమగ్ర మహిళల ఆరోగ్యం కోసం మానసిక, శారీరక ఆరోగ్యం - యోగా ఆవశ్యకత' అనే అంశంపై బుధవారం వర్సిటీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సమయం ప్రకారం ఆహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. యోగా ఆచార్య బ్రహ్మకుమారి లక్ష్మి, బీకే బిందు విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థినులకు యోగా ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.ఎల్.వి జయకృష్ణారెడ్డి, విశ్వవిద్యాలయ మహిళా అభివృద్ధి, విస్తరణ కేంద్రం ఇన్‌చార్జి ప్రొ.కె.రాణిరజితా మాధురి, డా.ఎస్.రజనీ, ప్రొఫెసర్ మేరి సునంద, మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రక్షాబంధన్ వేడుకలు

యూసుఫ్‌గూడ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాల వేడుకల సందర్భంగా మధురానగర్ పోలీసులకు మీనాక్షిపురం ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు బుధవారం రాఖీలు కట్టారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు గద్దె శివ కుమార్, నవీన్ సాగర్, భాస్కర్, అప్పారావు, రఘు, శివ పాల్గొన్నారు.

హిరోషిమా దినాన్ని గుర్తు చేసుకుంటూ నిరసన

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): 1945 ఆగస్టు 6 హిరోషిమా దినాన్ని గుర్తు చేసుకుంటూ బుధవారం అమెరికా సామ్రాజ్యవాదం దారుణమైన చర్యను ఖండిస్తూ ఖైరతాబాద్‌లో ఎస్‌యూసీఐ(సి) పార్టీ నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ.హేమలత అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.తేజ, రాష్ట్ర నాయకులు కె.భరత్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచ పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని, అమెరికా సామ్రాజ్యవాదం నేతృత్వంలోని యుద్ధప్రియ సామ్రాజ్యవాద శక్తులు ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితిని మరింత వినాశకరంగా మార్చాయని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డా. గంగాధర, రాజేంద్ర, శైలజ, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ప్రభుత్వ పాఠశాల

- చిన్నపాటి వర్షానికే తరగతి గదుల్లోకి వర్షం నీరు
- భయాందోళనలో విద్యార్థులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

అడ్డగుట్ట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్ట ఆజాద్ చంద్రశేఖర్ నగర్ బస్తీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి నుంచి 5వ తరగతి వరకు 116 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి ఈ స్కూలు ఆనుకొని ఉన్న గోడలు కూలిపోయి వర్షంనీరు వరదలా స్కూలు క్లాసుల్లోకి రావడంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. మహేంద్రాహిల్స్ నుంచి వచ్చే కాలువ నీరు, వర్షం నీరు ఈ పాఠశాల గోడ పక్కన నుంచి ప్రవహించడంతో రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి గోడ కూలిపోయి ప్రమాదం పొంచి ఉండడంతో విద్యార్థులు భయంతో ఇంటికి వెళ్లిపోయారు. వర్షం కురిస్తే ఏ సమయంలో ఏం జరుగుతుందో అనే భయంతో చదువుకుంటున్నారు. తల్లి దండ్రులు విద్యార్థులను బడికి పంపించేందుకు భయపడుతున్నారు. ఈ స్కూలుకు వెంటనే రక్షణ కల్పించాలని ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ వాసులు కోరుతున్నారు.



ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ బస్తీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

దాతల కోసం ఎదురుచూపులు

స్కూలు ఆవరణలో కూలిపోయిన గోడను నిర్మించేందుకు ఎవరైనా దాతల కోసం స్కూలు టీచర్లు ఎదురుచూస్తున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు, విద్యాశాఖ, కార్పొరేటర్, ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో దాతల కోసం ఎదురుచూస్తున్నారు. మన స్కూలు మన బాధ్యత అంటూ నేతలు చెబుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ బస్తీవాసులు ఆరోపిస్తున్నారు.

ఏరులై పారుతున్న వర్షంనీరు

వర్షం పడితే చాలు మహేంద్రాహిల్స్ నుంచి ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ లోతట్టు ప్రాంతం కావడంతో వర్షపునీరు ఈ పాఠశాల మీదుగా బస్తీలోకి ఏరులై ప్రవహిస్తుంది. చిన్నపాటి వర్షం పడితే చాలు విద్యార్థులు ఇంటిదారి పడుతున్నారు. మహేంద్రాహిల్స్ నుంచి పారుతున్న వర్షపునీటిని కట్టడి చేసేందుకు కంటోన్మెంట్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.


పాఠశాల ఆవరణలో కూలిన గోడ


తరగతి గదుల్లో నుంచి పారుతున్న వర్షం నీరు


పాఠశాల పక్కనే పొంచి ఉన్న ప్రమాద భవనం గోడ

సమాచారం ఇచ్చాం



ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలకు రక్షణ లేకుండాపోయింది. చిన్నపాటి వర్షానికే స్కూలు గదుల్లోకి నీళ్ల రావడం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. స్కూలు ఆవరణలో గోడ నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళాం. అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మికి స్వయంగా ఫోన్ చేసి సాయం కావాలని అడిగితే స్పందించలేదు. గోడ నిర్మించేందుకు ఎవరైన దాతలు ముం దుకు రావాలని కోరుతున్నారు. **- రాజిరెడ్డి, ప్రిన్సిపాల్**

హైడ్రా సిబ్బంది సాయం



గోడ కూలిన రోజు హైడ్రా అధికారులను ఫోన్‌లో సంప్రదిస్తే ఘటన స్థలానికి వచ్చి ఇబ్బంది రాకుండా చూశారు. ఈ ఘటన గురించి ఎమ్మెల్యే పద్మారావు దృష్టికి తీసుకెళ్ల కూలిపోయిన గోడను నిర్మించాలని తెలియచేశాం. కానీ ఎవరూ స్పందించలేదు. వెంటనే సమస్యకు పరిష్కారం చేయాల్సిన బాధ్యత కార్పొరేటర్, ఎమ్మెల్యేలకు ఉంది. లేకపోతే వర్షం వచ్చిన సమయంలో క్లాసులోకి వర్షం నీరు చేరి విద్యార్థులు ఆటంకం కలుగుతుంది.

- సువర్ణ, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి


ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న జంపన తదితరులు

ప్రొ. జయశంకర్ సేవలు అపారం: జంపన

సికింద్రాబాద్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు అపారమని సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. బోయినపల్లి జయనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద గురువారం జరిగిన జయశంకర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శిగా జయశంకర్‌ను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేసి, తెలంగాణ పురోగతికి ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఓం ప్రకాష్, శ్రీనివాస్, బాబూరావు, కేశవరావు, అశోక్, బచ్చన్‌రాజు, యాదయ్య, రాములు, సాయిబాబా యాదవ్, యాదగిరి, సురేష్, సత్యనారాయణ, బండి శ్రీనివాస్, కరణ్‌సింగ్, వాసుగౌడ్, వెంకటేష్, కుమార్, వర, రాజు, యాదవరావు, తీరథ్‌కుమార్, శశి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌కు నివాళి

అడ్డగుట్ట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ జాతిపిత తొలిదశ ఉద్యమ రథసారధి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమంలో భాగంగా బుధవారం అడ్డగుట్టలోని పలు ప్రాంతాలు, కూడళ్ల వద్ద అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నక్కా మధు, లింగాని శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, మహ్మద్, ఎల్లయ్య అమర్, దేవయ్య, పొన్నాల రాజు, నర్సింగ్, శ్రీరామ్ నాయక్, మహేందర్, ఆయోధ్య బాలరాజు, రమా, భాగ్య విజయ విజయలక్ష్మిలు పాల్గొన్నారు.


పోలీసు బందోబస్తుతో వివరాలు సేకరిస్తున్న ఆర్ఐ నాగరాణి

కోర్టు ఆదేశాల మేరకు పోలీసులకు సహకరించాలి

- ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి

బోయినపల్లి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : కోర్టు ఆదేశాల అనుసారంగా పోలీసులకు సహకరించాలని, ఏమైనా సమస్యలు ఉంటే న్యాయస్థానం ద్వారా పరిష్కరించుకోవాలని బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి అన్నారు. ఓల్డ్ బోయినపల్లి, ఆర్ఆర్‌నగర్‌లోని సర్వే నంబర్-36లో కొన్ని సంవత్సరాలుగా ప్రాగా టూల్స్ హౌసింగ్ సొసైటీ, అదేవిధంగా స్థానికులు కొంతమంది మధ్య భూ సమస్య నెలకొన్నది. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం కోర్టు ఆదేశాల మేరకు సర్వే చేశారని ఓ వర్గం వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విషయంలో కోర్టు నుంచి తిరిగి జాయింట్ రీసర్వే చేయాలని ఉత్తర్వులు రావడంతో బుధవారం సర్వే నిర్వహిస్తున్నామని తమకు పోలీసు బందోబస్తు కావాలని బాలానగర్ ఆర్ఐ నాగరాణి పోలీసులను కోరారు. ఈ మేరకు ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి, సీఐ తిరుపతి రాజు, ఎస్ఐలు శివశంకర్, వినోద్ గౌడ్‌ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం జాయింట్ సర్వే చేసినట్లు ఏసీపీ తెలిపారు. గతంలో సర్వే నిర్వహించిన క్రమంలో స్థానికులు తమకు సంతృప్తిగా లేకపోవడంతోనే కోర్టులో దరఖాస్తు చేసుకోగా తిరిగి ఇరువర్గాల సమక్షంలో రెవెన్యూ అధికారులు పూర్తి జాయింట్ సర్వే నిర్వహించనట్లు ఆయన మీడియాకు వెల్లడించారు.

ఆర్ట్స్ కాలేజీ రైల్వేస్టేషన్ వద్ద చెత్త తొలగింపు

బౌద్ధనగర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ఆర్ట్స్ కాలేజీ రైల్వేస్టేషన్ వద్ద బుధవారం ఉదయం పారిశుధ్య కార్మికులు చెత్తను తొలగించారు. ఆర్ట్స్ కాలేజీ బస్‌స్టాప్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారిలో కొన్నిరోజులు విపరీతంగా చెత్త పేరుకుపోయింది. దీంతో చాలామంది ఆ చెత్తపైనే మల, మూత్ర విసర్జన చేయటంతో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుండటంతో ప్రయాణీకులు రాకపోకలు సాగించలేక ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు ఈ చెత్తను తొలగించాలని కొన్నిరోజులుగా జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. డీఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం క్రేన్ సహాయంలో చెత్తను తొలగించి డీసీఎం ద్వారా తరలించారు. చెత్తను తొలగించటంతో స్థాని కులు హర్షం వ్యక్తం చేశారు. రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త వేయరాదని అధికారులు విజ్ఞప్తి చేశారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయండి

అడ్డగుట్ట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాల ముందే డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూత శిథిలమవడంతో విద్యార్థులు భయానికి గురవుతున్నారు. రాత్రి సమయంలో రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు మ్యాన్‌హోల్‌లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని, అనేకసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని శాస్త్రినగర్ బస్తీవాసులు ఆరోపిస్తున్నారు. వెంటనే పగిలిపోయిన మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


ప్రభుత్వ పాఠశాల ముందు శిథిలమైన మ్యాన్‌హోల్


సీతాఫల్‌మండిలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న మహిళలు

ఉచిత వైద్యశిబిరం

బౌద్ధనగర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో బుధవారం సీతాఫల్‌మండి డెడ్‌లాక్ భవనం వద్ద ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. స్థానికులు ఈ శిబిరంలో పాల్గొని బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర పరీక్షలను చేయించుకున్నారు. అనంతరం వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, సభ్యులు శారద, జి.లక్ష్మీ, మాధవి, పద్మా, ల్యాబ్ టెక్నీషియన్లు నిఖిల్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : రైల్వే స్టేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడి ఉంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం నంబరు-1లో గుర్తుతెలియని 55 ఏళ్ల వ్యక్తి చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిస్తే సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలని రైల్వే పోలీసులు కోరారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో నిరసన తెలుపుతున్న టీఎస్‌పీ నాయకులు

బీసీ రిజర్వేషన్లు తెస్తారా.. రాజీనామాలు చేస్తారా?

టీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి) : 42శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి ఢిల్లీలో ధర్నాకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు రిజర్వేషన్లు సాధించుకునే తెలంగాణకు రావాలని, లేదంటే వారంతా రాజీనామాకు సిద్ధం కావాలని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బారీ అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ బీసీ బిల్లుపై స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీఎస్ ఓయూ అధ్యక్షులు నూకల మధు, నాయకులు మహేష్, తెరిసా, తదితరులు పాల్గొన్నారు.


ఇంకుడు గుంతల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

ఇంకుడు గుంతల ఏర్పాట్ల పరిశీలన

మల్కాజిగిరి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి డివిజన్ పరిధిలో ఏర్పాటుచేస్తున్న ఇంకుడు గుంతల నిర్మాణాలను కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకుడు గుంతల చుట్టూ వరదనీరు వెళ్లే విధంగా పల్లాన్ని ఏర్పాటు చేయాలని, ఇంకుడు గుంతలపై నాణ్యమైన గ్రిల్స్ వేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ నవీన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ప్రసాద్, విమల, నందు, జైకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనంలో ఆటంకాలు రానీయొద్దు

ఉప కమిషనర్ నజియా సుల్తానా

మల్కాజిగిరి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి, నిమజ్జన ఏర్పాట్లపై జీహెచ్‌ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ఉప కమిషనర్ నజియా సుల్తానా ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండప నిర్వాహకులు, ఉత్సవ సమితి సభ్యులు, వీహెచ్‌పీ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ఏర్పాట్లకు సంబంధించిన అంశాలు, చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. మండపాల వద్ద ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని, వినాయక చవితి 11 రోజులు బెల్టు షాపులను మూసివేసే విధంగా ఎక్సైజ్, పోలీసు శాఖలు చర్యలు తీసుకోవాలని, నిమజ్జనంలో కొలనులను నీటితో నిండుగా ఉండే విధంగా వాటర్ వర్క్స్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గుంతల రోడ్లను పూడ్చాలని, విద్యుత్ లైట్లు అమర్చాలని, స్వాగత వేదికను జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేయాలని, సఫిల్‌గూడ మినీట్యాంక్ బండ్ కు వినాయక సాగర్‌గా నామకరణం చేయాలని పలువురు నిర్వాహకులు సూచించారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్‌తో పాటు హార్టికల్చర్, విద్యుత్, వాటర్ వర్క్స్, పోలీసు, ట్రాఫిక్, శానిటేషన్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, ఉత్సవ సమితి నిర్వాహకులు మండప నిర్వాహకులు పాల్గొన్నారు.



వినాయక చవితి, నిమజ్జన ఏర్పాట్లపై అధికారులు, మండప నిర్వాహకులు, ఉత్సవ సమితి ప్రతినిధులతో ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న డీసీ నజియా సుల్తానా

అజ్ఞాత వ్యక్తి ఈ-మెయిల్

- జేఎన్‌టీయూ-జర్మన్ ఎంవోయూలపై అనుమానాలు
- రౌట్లింగన్ వర్సిటీకి గుర్తింపు లేదని ప్రచారం
- ఆందోళన చెందుతున్న జేఎన్‌టీయూ సిబ్బంది

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): జర్మన్ యూనివర్సిటీలతో ఇటీవల జేఎన్‌టీయూ కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలపై వర్సిటీ బోధన, బోధనేతర వర్గాల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్కూల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ పేరుతో వర్సిటీలోని డైరెక్టర్లకు, ఆచార్యులకు అజ్ఞాత వ్యక్తి సుమారు 20 పేజీల సమాచారంతో ఈ మెయిల్స్ పంపడం తీవ్ర గందరగోళానికి కారణమైంది. జేఎన్‌టీయూ ఎంఓయూ కుదుర్చుకున్న రౌట్లింగన్ యూనివర్సిటీకి జర్మన్ ప్రభుత్వ గుర్తింపు లేదని, అది ఫేక్ యూనివర్సిటీ అని అజ్ఞాత వ్యక్తి పంపిన సమాచారంలో పేర్కొన్నారు. ఈ విషయమై నిజాలను తేల్చేందుకు ఆన్‌లైన్ మీటింగ్‌కు వర్సిటీ వైస్‌చాన్స్‌లర్‌ను ఆహ్వానించినా ఆయన స్పందించలేదని లేఖలో రాశారు. కాగా, జర్మన్ యూనివర్సిటీలతో జేఎన్‌టీయూ ఎంవోయూలకు మధ్యవర్తిగా వ్యవహరించిన వంగపండు వెంకటరాజు స్పందిస్తూ.. తానంటే గిట్టని వ్యక్తులు కొందరు ఫేక్ ప్రచారాలకు పాల్పడుతున్నారని వివరణ ఇచ్చారు. ఫేక్ ఈ మెయిల్స్ పంపిన వారిని గుర్తించాలని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వెంకటరాజు తెలిపారు. కాగా, రౌట్లింగన్ యూనివర్సిటీ ఎంవోయూ కోర్సులో ఇప్పటికే 30 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోగా, మిగిలిన ఖాళీల భర్తీకై ఈ నెల 12న స్పాట్ కౌన్సెలింగ్ జరగనుంది. ఈ సమయంలో ఇటువంటి మెయిల్స్ రావడం పట్ల వర్సిటీలోని బోధన, బోధనేతర సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. వర్సిటీ ఆచార్యులకు అజ్ఞాత వ్యక్తి పంపిన ఈ మెయిల్స్‌కు సంబంధించి జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు అధికారికంగా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు.

బ్రీఫ్ కేసులో గంజాయి తరలింపు

- సికింద్రాబాద్ వెస్ట్ మెట్రోస్టేషన్ వద్ద స్మగ్లర్ పట్టివేత
- 14 కేజీల సరుకు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): బ్రీఫ్‌కేసులో గంజాయి పార్శిల్స్ పెట్టి దుస్తులు కప్పి తీసుకొచ్చి విక్రయిస్తున్న స్మగ్లర్ కటకటాలపాలయ్యాడు. నిందితుడిని అరెస్టు చేసి 14 కేజీల గంజాయిని, బ్రీఫ్‌కేసు, సెల్‌ఫోన్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం చిత్రపురికి చెందిన సునీల్ నాయక్ చదువు ఆపేసి ఒక హోటల్‌లో పనిచేస్తున్నాడు. అడ్డదారిలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో స్మగ్లర్‌గా మారాడు. ఒడిశాలోని ఓ సరఫరాదారుడి ద్వారా హైదరాబాద్‌లో కొంతమంది కస్టమర్స్‌తో నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాడు. వారికి అవసరమైనప్పుడల్లా గంజాయిని కొని రెండు కేజీల చొప్పున ప్యాక్ చేసి బ్రీఫ్ కేసులో అమర్చుతాడు. వాటిపై దుస్తులు పెట్టి సిటీలో ఉద్యోగానికి వెళ్తున్నట్లు బయలుదేరుతాడు. సికింద్రాబాద్‌కు చేరుకొని గుట్టుగా కస్టమర్స్‌కు విక్రయించి డబ్బు తీసుకొని వెళ్లిపోతుంటాడు. బుధవారం కూడా కోణార్క్ రైలు నుంచి బ్రీఫ్ కేసుతో సికింద్రాబాద్‌లో దిగి వెస్ట్ మెట్రో స్టేషన్ వద్ద కస్టమర్స్ కోసం ఎదురు చూస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సౌజన్య బృందం రంగంలోకి దిగి అతడిని పట్టుకుంది. 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుంది. దాని విలువ మార్కెట్లో రూ. 7లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.


విలేకరులకు నిందితుడు సునీల్ నాయక్‌ను చూపుతున్న ఎక్సైజ్ బృందం సభ్యులు

మరో కేసులో 400 గ్రాములు

సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న మరో స్మగ్లర్ జుర్రు ప్రవీణ్‌ను సైతం బృందం పట్టుకున్నారు. అతని వద్ద 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి సహకరించిన జాటోత్ అనిల్‌పై కూడా కేసు నమోదు చేశారు. వారిని, సరుకును సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

ఎలక్ట్రికల్ డీఈఈని కలిసిన కార్పొరేటర్

బౌద్ధనగర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ బుధవారం ఎలక్ట్రికల్ డీఈఈ బ్రహ్మానందాన్ని కలిశారు. రానున్న గణేష్ పండుగను పురస్కరించుకుని డివిజన్లలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలను తొలగించాలని కోరారు. అన్నానగర్ ప్రాంతంలో 11కెవీ హైటెన్షన్ వైర్లు భారీగా పెరిగిన చెట్ల కొమ్మలకు తగులుతున్నాయని, వర్షం కురిసినప్పుడు ప్రమాదం జరిగే అవకాశముందని కార్పొరేటర్ డీఈఈ దృష్టికి తీసుకువచ్చారు. చెట్ల కొమ్మలను తొలగించి ప్రమాదం నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో సమస్యను పరిష్కారిస్తామని డీఈఈ చెప్పారని కార్పొరేటర్ తెలియజేశారు.



నివాళులు

ఆచార్య జయశంకర్ జయంతి పురస్కరించుకుని సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న స్థానిక కార్పొరేటర్ సామల హేమ, నాయకులు మేడిశెట్టి బాలాజీ, రవి, బాలాజీ తదితరులు. **- బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి**



అనాథలకు దుప్పట్లు పంపిణీ

రోడా మిస్త్రీ కాలేజ్ ఆఫ్ సోషల్ వర్క్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ క్లాక్‌టవర్ వద్ద అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు సుప్రియ, శారద, విద్యార్థులు శ్రీనాథ్, సౌజన్య, జాన్ జర్విన్, ప్రణయ్, ప్రవళ్లిక, మహ్మదీయ బేగం తదితరులు పాల్గొన్నారు. **- రెజిమెంటల్‌బజార్, ఆంధ్రజ్యోతి**

రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ రాంచందర్‌తో పాటు స్టేషన్ సిబ్బందికి బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టి, మిఠాయి తినిపించారు. బ్రహ్మకుమారీలు జాన్సీ, అన్నపూర్ణలతో పాటు శ్రీనివాస్, గణేష్, వాణి తదితరులు పాల్గొన్నారు. **- రెజిమెంటల్‌బజార్, ఆంధ్రజ్యోతి**



నిర్భయంగా ఫిర్యాదు చేయండి : సీపీ సుధీర్‌బాబు

- రెండు వారాల్లో 187మంది పోకిరీలను పట్టుకున్న షీటీమ్స్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మహిళలు, యువతులను వేధించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని, ఎలాంటి వేధింపుల గురించి అయినా బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. నేరుగా వచ్చి ఫిర్యాదు చేయలేని వారు, వాట్సాప్ నెంబర్ 8712662111 లేదా సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. రద్దీ ప్రదేశాలు, కళాశాలలు, స్కూళ్ల వద్ద పోకిరీలను పట్టుకునేందుకు మఫ్టీలో షీటీమ్స్ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. గడిచిన రెండు వారాల్లో యువతులను వేధిస్తున్న 187 మంది పోకిరీలను పట్టుకున్నామని ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి. ఉషారాణి తెలిపారు. ప్రేమ, పెళ్లి పేరుతో వేధింపులకు గురిచేసిన పలువురిపై కేసులు నమోదు చేశామని, 133 మంది ఈవ్ టీజర్లకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. అంతే కాకుండా జూలై 16 నుంచి 31 వరకు రాచకొండ పరిధిలో 66 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 12,110 మందికి మహిళా చట్టాలు, హక్కులు, నేరాల బారిన పడకుండా కాపాడుకోవడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చామని తెలిపారు.

రోలర్ స్కేటింగ్‌లో సత్తా చాటిన యెండర్ సాంచిట్ చౌదరి

మారేడుపల్లి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : దక్షిణ కొరియాలో జరిగిన 21 వ ఆసియా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో సీనియర్ షో గ్రూప్ విభాగంలో హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయంకు చెందిన యెండర్ సాంచిట్ చౌదరీ బంగారు పతకం సాధించి మనదేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాడు. హైదరాబాద్ రీజియన్, కేంద్ర విద్యాలయం పికెట్, పాఠశాలలో 11వ తరగతి చదువుతున్న యెండరు శాంచిట్ చౌదరి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో గొప్ప విజయాన్ని సాధించడంతోపాటు 2023లో చైనాలో జరిగిన 19వ ఆసియా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాడు. అక్కడ జూనియర్ విభాగంలో బంగారు, రజత పతకం సాధించాడు. 2023లో ఆస్ట్రేలియాలో జరిగిన ఓషియానియా, పసిఫిక్ కప్‌లో రాణించాడు, జూనియర్ పురుషుల విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఈ నేపథ్యంలో అన్నల్స్ ఆఫ్ గ్లోరీలో అతడి పేరును లిఖించారు. ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయాల అధికారులు యెండర్‌ను బుధవారం అభినందించారు.